


# మనం వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం

శనివారం, అక్టోబర్ 21, 2023 పేజీలు :


### నిబంధనలు పాటిస్తేనే
## నిర్మాణాల అనుమతులు

**-బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా**
**-అనుమతుల మంజూరు కోసం క్షేత్రస్థాయి పరిశీలనలు.**

**జిడబ్ల్యూఎంసీ, అక్టోబర్ 20, మనం న్యూస్ :** నిబంధనలు పాటిస్తేనే నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. అపార్ట్మెంట్ లు, బహుళ అంతస్థుల భవనాల నిర్మాణాల అనుమతుల కోసం టిఎస్ బి-పాస్ ద్వారా దరఖాస్తులు సమర్పించిన నేపథ్యంలో శుక్రవారం కమీషనర్ బల్దియా పరిధి లోని కంచరకుంట ప్రాంతం, బాలసముద్రం, పోచమ్మ మైదాన్, దేశాయిపేట, ఓ సిటీ ప్రాంతాలలో కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సమర్పించిన దరఖాస్తులో సూచించిన నక్షా (ప్లాన్) ప్రకారం నిర్మాణాలు జరగాలని, సెట్ బ్యాక్ లు ఉండేలా చర్యలు చేపట్టాలని కమీషనర్ అన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఎవరు కూడా అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టవద్దని, టిఎస్ బి-పాస్ లో దరఖాస్తు చేసుకున్నచో నిర్దేశిత గడువులోగా మంజూరు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ వెంకన్న పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు సుష్మ, బషీర్ తదితరులు పాల్గొన్నారు.



### తెలంగాణ సంస్కృతి,
## సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ





**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**ములుగు, అక్టోబర్ 20, మనం న్యూస్ :** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ నేతృత్వం, టిఎన్జీఓస్ ఆద్వర్యంలో బతుకమ్మ పండుగను నిర్వహించారు. ఈ బతుకమ్మ ఉత్సవంలో మహిళా ఉద్యోగులు వివిధ రూపాల్లో అలంకరించిన బతుకమ్మలతో వచ్చి బతుకమ్మ పాటలు పాడి, ఆడి కలెక్టరేట్ కు పండుగ శోభను తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్పవి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు బతుకమ్మ పండుగ లో కనబడుతున్నాయి. బతుకమ్మ అంటే ఒక శక్తి. శక్తిని పూల ద్వారా పూజిస్తూ తెలంగాణలో బతుకమ్మ పండుగ జరుపుకుంటున్నాము. ప్రతిరోజూ మహిళలకు ఒక పండుగ రోజు కావాలి. ఈ ఉత్సవాల్లో భాగం కావడం చాలా సంతోషంగా ఉంది. అదేవిధంగా స్వీప్ ఆద్వర్యంలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మహిళలకు ఓటు హక్కు గురించి అవగాహనా కల్పించడం జరిగింది. మహిళా ఉద్యోగులు వారు వారి ఓటు హక్కును వినియోగించుకోవడమే కాకుండా తమ కుటుంబ సభ్యులు కూడా ఓటు హక్కు వినియోగించేలా చూడాలని తెలిపుతూ ఓటు హక్కు అనేది మన చేతిలో ఉన్న వజ్రాయుధం. కావున ప్రతీ పౌరుడు 18 సం. లు నిండిన యువతీ, యువకులు కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా టిఎన్జీఓస్ జిల్లా అధ్యక్షుడు ఠాకూర్ జ్ఞానేశ్వర్ సింగ్ మాట్లాడుతూ ప్రతి ఏటా ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుపుకుంటున్న బతుకమ్మా సంబురాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో జరుపుకోవడం చాలా సంతోషానని కలుగ చేసింది. పువ్వులను పూజించే పండుగ మన బతుకమ్మా. ఈ కార్యక్రమన్ని విజయవంతం చేసిన మా మహిళా విభాగం అధ్యక్షురాలు, కార్యదర్శి, జిల్లా మహిళా ఉద్యోగులందరికీ టిఎన్జీఓస్ తరపున కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డిఎస్ వెంకన్న, ఆర్డిఓ కే సత్యపాల్ రెడ్డి, డిపిఓ వెంకయ్య, డిడబ్ల్యుఓ ప్రేమలత, టిఎన్జీఓస్ జిల్లా కార్యదర్శి పొలు రాజు, అసోసియేట్ ప్రెసిడెంట్ రాజేశ్వర్ రావు, కోశాధికారి లాల్ నాయక్, మహిళా విభాగం అధ్యక్షురాలు పాల్గొన్నారు.

## పట్టణంలో పల్లా ప్రచారం

**-రైల్వే స్టేషన్ నుండి చౌరస్తా వరకు ప్రచార హోరు**
**-తరలివచ్చిన వేలాదిమంది కార్యకర్తలు**
**-వ్యాపార వాణిజ్య కేంద్రాల వద్ద బీఆర్ఎస్ శ్రేణులతో ప్రచారం**

**జనగామ, అక్టోబర్ 20, మనం ప్రతినిధి :** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం సాయంత్రం జనగామ రైల్వే స్టేషన్ నుండి ఆర్టిసి చౌరస్తా వరకు వేలాది మంది కార్యకర్తలతో పాటు బోనాలు కోలాటాలతో ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని వ్యాపార వాణిజ కేంద్రాల -మిగతా 2లో



## పేదోడికి అధికారం ఇస్తేనే పేదోళ్లను చూస్తారు


**- ప్రజల అభివృద్ధి నా మొదటి ఎజెండా**
**- ఒక నిరుపేద కష్టాలు మరో నిరుపేదకే తెలుస్తాయి కాబట్టి నన్ను గెలిపించండి**
**- ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపించా మరో అవకాశం ఇవ్వండి అద్భుత ప్రగతి సాధిస్తాను**
**-ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**



**వరంగల్, అక్టోబర్ 20, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం 22 వ డివిజన్ బిఆర్ఎస్ ఇంచార్జ్ మావురపు గీతా విజయ్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో 30 సంవత్సరాల పాటు కాంగ్రెస్ లో కనసాగి నేడు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ గెలుపులో భాగస్వామ్యం అవ్వాలని డివిజన్ కు చెందిన చుంచు రాజు, చుంచు మల్లేశం, చుంచు కృష్ణ, చుంచు నరేష్, దామెర రవి, సాంబమూర్తి, గోపి, కొత్తపెల్లి అరుణ్, గనిపాక పద్మ తోపాటు సుమారు 70 కుటుంబాల నుండి 300 వందల మంది పోచంమైదాన్ కెమిస్ట్ భవన్ లో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే నరేందర్ వారందరికీ గులాబీ కండువా -మిగతా 2లో

# పట్టణంలో పల్లా ప్రచారం

**మొదటి పేజీ తరువాయి...**యాజమాన్యులకు టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ మూడోసారి ముఖ్యమంత్రిగా చంద్రశేఖర రావును ఎన్నుకొని జనగామ అభివృద్ధికి బాటలు వేసేందుకు కారు గుర్తుకు ఓటేయాలని అన్నారు. ప్రచారంలో భాగంగా జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారిలో ఉన్న రాఘువేంద్ర హెూటల్ లో కార్యకర్తలతో పాటు కలిసి టీ తాగారు, అనంతరం కూరగాయల వ్యాపారులతో కాసేపు ముచ్చటించారు. జనగామ మండలంలో శుక్రవారం ఉదయం చీటకోడూరు చౌడారం మరిగడి పెద్దతండ గ్రామాల్లో టిఆర్ఎస్ అభ్యర్థి వల్ల రాజేష్ రెడ్డి ప్రచారం నిర్వహించారు.









# పేదోడికి అధికారం ఇస్తేనే పేదోళ్లను చూస్తారు

**మొదటి పేజీ తరువాయి....** కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ 77 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో 65 సంవత్సరాలు ఇతర రాజకీయ పార్టీలు పరిపాలన చేసాయని నాడు తెలంగాణతో పాటు వరంగల్ తూర్పు నియోజకవర్గ అభివృద్ధికి నోచుకోలేదన్నారు గత పాలకులు ఆజాంజాయి మిల్స్ అమ్ముకున్నారని దేశాయిపేట లో తోళ్ల పరిశ్రమలను అంతరించిపోతుంటే చోద్యం చూశారన్నారు కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సాధించుకొని గులాబీ సర్కార్ అధికారంలోకి వచ్చాక తెలంగాణ అద్భుతంగా మారిందన్నారు అభివృద్ధి సంక్షేమంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని రాష్ట్రాల కంటే ముందున్నారని దేశంలో ఎక్కడా లేని 24 అంతస్థుల హాస్పిటల్ 1250 కోట్లతో మన వరంగల్ తూర్పు నియోజకవర్గంలో నిర్మాణం జరుగుతుందని అతి త్వరలో వైద్య సేవలు అందుబాటులోకి వస్తున్నాయని ఎమ్మెల్యే అన్నారు.

మనకు వైద్యం బాగలేకపోతే హైదరాబాద్ పరుగులు తీస్తామని కానీ నేడు మనకు అందుబాటులో అన్ని సేవలతో వైద్యం అందుబాటులోకి రాబోతుందన్నారు. వైద్యంతోపాటు 2500 ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు హాస్పిటల్ చుట్టు ఉన్న ప్రాంతం అంతా గొప్పగా అభివృద్ధి చెందుతుందన్నారు. గతంలో వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని ప్రజలను ఎవరు పట్టించుకోలేదని పోలీస్ స్టేషన్ పంచాయతీలు తప్ప అభివృద్ధి ఏమి చేయలేదన్నారు.

దళిత, బిసి, మైనారిటీ కుటుంబాలను అభ్యున్నతికి గతపాలకులు ఏ విదంగా సహకరించలేదని వారి స్వంత ఎదుగుదలను చూసుకున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మన బిడ్డలు గొప్పగా బతికే ప్రపంచాన్ని సృష్టిస్తున్నారన్నారు పోచమ్మమైదాన్ పక్కనే 3 స్టార్ హెూటల్ నిర్మించబోతున్నామని జీవో 58,59 ద్వారా పట్టాలు అందిస్తున్నామని తానే వ్యక్తిగతంగా దరఖాస్తు కేంద్రాన్ని ఏర్పాటు చేసి పట్టాలు అందించే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. దళితులకు దళితబంధు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని విడతలవారిగా పేద ప్రజలకు అందరికి దళితబందు అందుతుందన్నారు. తాను ఎంత కష్టపడ్డానో ఏమి చేసాను ఎలా బతికాను అనేది ప్రజలకు తెలుసని మేయర్ అయిన ఎమ్మెల్యే అయిన అందరితో కలిసి పేదల పట్ల ప్రేమతో ఉన్నానని తనకు ఎలాంటి వ్యక్తిగత స్వార్ధాలు ఉండవని వరంగల్ తూర్పు నియోజకవర్గం అభివృద్ధి తన మొదటి ఏజెండా అని ఎమ్మెల్యే అన్నారు. పేదలకోసం డబల్ బెడ్ రూమ్, గృహలక్ష్మీ అందిస్తామన్నారు

నియోజకవర్గంలో కావాల్సిన వసతులన్ని ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయని మునుముందు కంపెనీలు ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన సంగెం లో మెగా టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేయడం జరిగిందని అక్కడ మన నియోజకవర్గ ప్రజలకు ఉపాది అవకాశం దొరుకుతుందన్నారు. నియోజకవర్గంలో పేద ప్రజల మధ్య కలెక్టరేట్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని చుట్టూ ఉన్న ప్రాంతాలన్నీ నిరుపేద ప్రజలే జీవిస్తారని పక్కనే ఉన్న లేబర్ కాలనీ ఇకనుండి సంపన్నుల కాలనీగా మారుతుందని ఎమ్మెల్యే అన్నారు. కలెక్టరేట్ ఏర్పాటు తరవాత భూమి విలువ అమాంతం పెరిగింది పేద ప్రజల ఆస్తి గొప్పగా మారిందన్నారు. నియోజకవర్గాన్ని 4100 కోట్లతో అభివృద్ధి చేసుకుంటున్నామని అభివృద్ధిలో బాగంగా నూతన బస్ స్టేషన్, రింగ్ రోడ్, వాడవాడనా సిసి రోడ్లు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నివర్గాల ప్రజలను గొప్పగా ఆదుకోవడం జరుగుతుందన్నారు. తాను ప్రజల అభివృద్ధిలో ముందుకు తీసుపోయే క్రమంలో వారంతా తన వెంట నడవాలని ఇప్పుడు జరిగిన జరుగుతున్న అభివృద్ధి ముందుకు సాగాలి అంటే తనని గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు.

చరిత్ర గల కోటలు మన ఖిలా వరంగల్ ఉన్నాయని వాటి అభివృద్ధి చేస్తే ఒక్క టూరిస్ట్ పై 5 గురికి ఉపాధి దొరుకుతుందన్నారు

నియోజకవర్గంలో దేవాలయాలు, చర్చిలు, మసీదులు గొప్పగా అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు. ఒక్క ఓటు విలువ రాబోవు తరాలకు గొప్పగా మారుతాయని తాను నిఖార్సుగా ప్రజలకోసం బతుకుతున్నామని ఎవరిని ఒక్క రూపాయి అడగలేదని ఒక్క గజం జాగా జోలికి పోలేదని తాను వ్యాపారాలలో సంపాదించుకున్నదే ప్రజల కోసం ఖర్చు చేస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు

ప్రజల శక్తినంతా ఉపయోగించి తన గెలుపులో భాగస్వామ్యం అయ్యి కారు గుర్తుకు ఓటు వేయాల్సిందిగా ఎమ్మెల్యే అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో 22 వ డివిజన్ ఇంచార్జ్ విజయభాస్కర్ రెడ్డి తోపాటు కార్పొరేటర్ అనిల్, మాజీ కార్పొరేటర్ బిక్షపతి, డివిజన్ అధ్యక్షుడు కంచర్ల శివ, డివిజన్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలన కేసీఆర్‌కే సాధ్యం

**-బీఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రతిపక్షాలకు మైండ్ బ్లాక్**

**-ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



**వరంగల్ రూరల్, అక్టోబర్ 20, మనం న్యూస్ :** సంక్షేమ పాలన ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సంగెం మండలం నర్సనగర్ గ్రామానికి చెందిన సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేస్తూ పరకాల ఎమ్మెల్యే ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే చల్లా గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో తెలంగాణను దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిపిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు. తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. సంక్షేమం, అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచేలా తెలంగాణ రాష్ట్రం మారిందన్నారు. అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ లో చేరుతున్నారని, రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో, పరకాలలో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రతిపక్షాలకు మైండ్ బ్లాక్ అయిందని అన్నారు. వారంటీ లేని 6 గ్యారంటీల పత్రాలతో వచ్చే కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోవద్దన్నారు. బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో, సిఎం కేసీఆర్ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం చూసి ఆకర్షితులమయ్యే బీఆర్ఎస్ లో చేరుతున్నట్లు పార్టీలో చేరిన పలువురు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో చల్లా ధర్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు. నర్సానగర్ గ్రామాన్ని ఒక్కాతాటికి తీసుకొచ్చి ఏకగ్రీవ తీర్మానం చేస్తామని తెలిపారు. పార్టీలో చేరినవారిలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జాటోతు దేవా, సీనియర్ నాయకులు జాటోతు భద్రయ్యా, వార్డు మెంబర్లు జాటోతు రమేష్, పాండు, నాయకులు జాటోతు శంకర్, వెంకన్న, అజ్మీరా రవి, గుగులోతు సమ్మయ్యా, జాటోతు జనార్దన్, తిరుపతి, అనుముల రాజు, రొట్టి మల్లేశం, ఉండీల బిక్షపతి, వేణు, జాటోతు కిషన్, బుక్క మల్లయ్యా, రొట్టి సతీష్, ఆవునూరి సదయ్యా, బుక్క శ్రీను, రొట్టె స్వామి, ఓదెల ముత్యాలు, ఉండాలా భాస్కర్, ఓదెల రాజమౌళి, కె ప్రశాంత్, కె రాజేందర్ లతో పాటు పలువురు చేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి, మండల అధ్యక్షులు పసునూరి సారంగపాణి, వైస్ ఎంపిపి బుక్క మల్లయ్యా, సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి, మండల నాయకులు ఉండీల రాజు, ధోనికెల మల్లయ్యా, సర్పంచులు జాటోతు చత్రునాయక్, బొల్లెబోయిన కిశోరె యాదవ్, జాటోతు రాకేష్, రాజేందర్, రామ్మూర్తి, గ్రామ పార్టీ అధ్యక్షులు పెద్దపెల్లి వెంకటరాజ్యం, జాటోతు బాసు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలంతా సమన్వయంతో కలిసి పనిచేసి భారీ మెజారిటీతో విజయం సాధించాలి



**రాయపర్తి, అక్టోబర్ 20, మనం న్యూస్ :** వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలం అరేగూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించి, బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల లో తీసుకెళ్లి, రాబోయే ఎన్నికలలో పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కార్యకర్తలు, నాయకులు అందరు సమన్వయము తో కలిసి పని చేసి భారీ మెజారిటీ తో గెలుపించాలని సమీక్షా సమావేశం నిర్వహించిన రాయపర్తి మండల పార్టీ ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 12 వేల రూపాయల విరాళం అందజేత



**నర్మెట్ట, అక్టోబర్ 20, మనం న్యూస్ :** మండలంలోని వెల్దండ గ్రామానికి చెందిన కీర్తిశేషులు జంగా నరసింహారెడ్డి అంజమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు జంగా శ్రీనివాస్ రెడ్డి, జంగా లక్ష్మారెడ్డి వేణుగోపాలస్వామి, ఆంజనేయ స్వామి దేవాలయమునకు సిమెంటు బెంచీల నిర్మాణం కోసం 12000 రూపాయల విరాళమును శుక్రవారం దేవాలయ కమిటీ చైర్మన్ వంగ రవి, సర్పంచ్ నర్రా వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపీపీ మంకెన ఆగి రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వెల్దండ గ్రామం తరపున వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మద్దులపల్లిలో ఉచిత ఆరోగ్య శిబిరం



**కాటారం, అక్టోబర్ 20, మనం న్యూస్ :** కాటారం మండలం పరిధిలో గల మద్దులపల్లి గ్రామంలో శుక్రవారం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ ఆరోగ్య శిబిరంలో బీపీ, షుగర్ లు గుర్తించి వారికి మందులు పంపిణీ చేసారు. అలాగే గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి కాన్పు చేసుకోగలరని అన్నారు. ఈ సీజన్లో వచ్చే వ్యాధుల గురించి ప్రజలకు తెలియజేసారు. అలాగే ఈ సీజన్లో కాచిన నీటిని వడపోసి తాగాలి మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఎక్కడా నీటి గుంటలో నిల్వకుండా చూసుకోవాలని శుక్రవారం ఫ్రైడే ను డ్రై డే తప్పకుండా చేసుకోవాలి అలాగే ఎయిర్ కూలర్ లో నీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోని పూల కుండీలలో నీరు నిల్వ ఉండకూడదు టైర్లు, కొబ్బరి బోండాలు ఇంటి చుట్టూ ఉండరాదు అని మెడికల్ ఆఫీసర్ డా మౌనిక చూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్హెచ్‌పి డా ప్రియాంక ఎఎన్ఎం నాగరాణి పార్వతి, సుజాత, సెక్రెటరీ రాజశేఖర్ లు పాల్గొన్నారు.

# కొనారెడ్డి చెరువు మత్తడి కట్ట నిర్మాణంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం





**వర్ధన్నపేట, అక్టోబర్ 20, మనం న్యూస్ :** మొండి వైఖరి నిరసిస్తూ మత్స్యకారులు ఆందోళన దిగిగారు. శుక్రవారం ఉదయం వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణం శివారు కొనారెడ్డి చెరువు కట్ట ఇటీవల భారీ వర్షాలకు నిర్మాణంలో ఉన్న కోనా రెడ్డి చెరువు మరోసారి తెగొద్దనే ఉద్దేశంతో తప్పని పరిస్థితిలో రైతుల, మత్సకారుల ఒప్పందంతో మత్తడి కట్టను తొలగించారు తిరిగి అదే నాణ్యతతో మత్తడి కట్ట నిర్మిస్తాం అని అధికారులు, ఎమ్మెల్యే, కాంట్రాక్టర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ క్రమంలో నూతన మత్తడి కట్ట నిర్మాణంలో గతంలో ఉన్న మత్తడి ఎత్తు కంటే ఒక ఫీటు తగ్గించి మత్తడి కట్ట నిర్మించిన విషయాన్ని గ్రహించిన మత్స్యకారులు, రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలా చేయడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం తగ్గుతుంది. రైతులు భారీగా నష్టపోతారు అని వారు వాదిస్తున్నారు. కొంత మంది స్వలాభం కోసమే ఈ మత్తడి కట్ట ఎత్తు తాగించారు అని వాదన కూడా వినిపిస్తోంది. 13 కోట్ల రూపాయిలు ఖర్చు పెట్టీ మరమత్తులు చేస్తున్న వైనంలో భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని నీరు నిల్వ చేయడం కోసం ఉన్న దాని కంటే ఒకటి రెండు ఫీట్లు ఎత్తులో కడుతారు. కానీ ఇక్కడ అంతా రివర్స్ నడుస్తుందని, దిని వెనుక కొందరికి లబ్ధి చేకూర్చడం లో బారీ కుట్ర ఉందని ఆరోపిస్తున్నారు రైతులు మరియు మత్సకారులు, వెంటనే ఎమ్మెల్యే అరురీ రమేశ్ స్పందించి, కాంట్రాక్టర్ తో మాట్లాడి మత్తడి ఎత్తు ఎదావిదిగా అంతకు ముందు ఉన్న ఎత్తులోనే నిర్మించాలని డిమాండ్ చేస్తున్నా.

# బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం

**సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్ రెడ్డి**



**చెన్నారావుపేట, అక్టోబర్ 20, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక సర్పంచ్ కుండే మల్లయ్య అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాయిడి రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్, రైతు బంధు, రైతు రుణమాఫీ, రైతు భీమా మృతి చెందితే 5 లక్షల ఈన్సీరెన్స్, దళితులకు దళిత బంధు, బిర్జి నిర్మాణం కోసం నిధులు మంజూరు, ఎల్ఓసి లు, సీఎం రిలీఫ్ ఫండ్సీసీ రోడ్లు బిటి రోడ్లు, డయాలసిస్, మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, సెంట్రల్ లైటింగ్స్ మెడికల్ కలేజ్ లాంటివి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందించిన వాటి గురించి ప్రజల్లోకి ముఖ్య కార్యకర్తలు తీసుకువెళ్లి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 10 సంవత్సరలలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి ప్రజలకు వివరించి మన నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డిని రెండవ సారి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పత్తి నాయక్, మండల రైతు కోర్డినేటర్ బుర్రి తిరుపతి, జిల్లా కోఆఫన్ సభ్యులు రఫీ, జిల్లా రైతు కోర్డినేటర్ తుటి శ్రీనివాస్, మండల యూత్ కన్వీనర్ కంది కృష్ణ చైతన్య, ఎంపీటీసీ దారవత్ శ్రీనివాస్, సర్పంచ్ అనుముల కుమారస్వామి, మాజీ జడ్పీటీసీ జున్నుతుల రాంరెడ్డి, మాజీ సర్పంచ్ హంస విజయరా మరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య, సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, మార్కెట్ డైరెక్టర్ మాదాసి కుమారస్వామి, వార్డు సభ్యులు బండి ఉపేందర్, సమల్ల సతీష్, గొడిశాల సురేందర్, రాంబాబు, బాలు ప్రజా ప్రతినిధులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దైవజనులంతా పనిచేసే వాళ్లకే పట్టం కట్టండి

**-అభివృద్ధికి మారుపేరు కడియం శ్రీహరి**

**-మా నాన్నను మరోసారి దీవించండి**

**-కడియం ఫౌండేషన్ అధ్యక్షురాలు**

**-డాక్టర్ కడియం కావ్య**



స్టేషన్ఘన్పూర్, అక్టోబర్ 20, మనం న్యూస్ : దైవ జనులు అంటే నాకెంతో ఇష్టం నేను చదివింది క్రిస్టియన్ పాఠశాలలోనే. సమాజం మార్పు కోసం పనిచేసే పాస్టర్లు. కష్టపడి పని చేసే వారికి కష్టసుఖాలలో పాలుపంచుకున్న వారికే మీ మద్దతును ఇవ్వాలని అలాంటి నాయకుడు మీ నియోజకవర్గంలో ఉన్నాడని మా నాన్నను మరొక్కసారి గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టించాలని కడియం ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శివునిపల్లి గ్రామములోని కె.ఆర్ గార్డెన్ లో జరిగిన నియోజకవర్గస్థాయి పాస్టర్లు మరియు క్రైస్తవ ఐక్య ప్రార్థన సమావేశానికి పాస్టర్ బాలస్వామి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కావ్య మాట్లాడుతూ కడియం శ్రీహరి 30 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉంటున్నాడని గత కొంతకాలం 15 సంవత్సరాలలో ప్రత్యక్షంగా రాజకీయాలలో లేకపోయినా ఉప ముఖ్యమంత్రిగా నాలుగు సంవత్సరాలు ఈ నియోజకవర్గానికి పనిచేశాడని దేవుని కృప పాస్టర్ల ప్రార్థనల వల్ల మళ్ళీ మా నాన్నకు ఈ అవకాశం దక్కినదని తప్పకుండా నియోజకవర్గ ప్రజలు దీవించాలని ఆమె కోరారు. నియోజకవర్గ ప్రజలు అంటే ఆయనకు ప్రాణం అని రాజకీయ జన్మనిచ్చింది కూడా ఇక్కడి ప్రజలేనని ఆమె గుర్తు చేశారు అను నిత్యం ఈ ప్రాంత ప్రజల కోసం అభివృద్ధి చేయాలనే తపన ఉంటుందని ఇటీవల కాలంలో వైద్యం కోసం మరియు వివిధ కుల సంఘాలకు మరియు విద్యార్థులకు వారు తన వంతు ఆర్థిక సహాయాలను అందించిన గొప్ప మనసున్న వ్యక్తి అని గుర్తు చేశారు. ఈ ప్రాంత పాస్టర్లకు కూడా అడగగానే చర్చిలకు మరియు గ్రామాలకు కరోనా సమయములో కుటుంబాలను ఆదుకున్న ఘనత ఆయనకు దక్కిందని వారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు దీవెనలతో ఇక్కడికి వచ్చిన కడియం శ్రీహరిని మీలో ఒకడిగా గుర్తుపెట్టుకుని ఆశీర్వదించాలని అంతకంటే ఎక్కువ ఏమీ చెప్పలేనని వారు అన్నారు ఎందుకంటే నేను ఒక ప్రభుత్వ డాక్టర్ గా పని చేస్తున్నాను నా మాటల్ని అర్థం చేసుకొని ముందుకు వెళతారని ఆమె కోరారు. క్రీస్తు దాసు పాస్టర్ల మండల అధ్యక్షుడు కేసీ జాన్ బన్నీ దేవవరం. శివునిపల్లి ఎంపీటీసీ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గెలుపు ఖాయం

## -పార్టీలో చేరిన కాంగ్రెస్, టిడిపి కార్యకర్తలు



**లింగాలఘణపురం, అక్టోబర్ 20 మనం న్యూస్ :** పార్టీ ప్రవేశ పేట్టిన సంక్షేమపథకాలే బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపుకు ఖాయం అని స్థానిక జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి అన్నారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో జెడ్పిటిసి వంశీధర్ రెడ్డి శుక్రవారం పర్యటించారు. టీడీపీ చెందిన మంతెన కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీకి చెందిన గర్వందుల ప్రభాకర్, జనగాం బుచ్చమ్మ తోపాటు గ్రామంలోని 40 మంది యువకులు జెడ్పిటిసి వంశీధర్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తుంగ స్రవంతి నాగరాజు, పార్టీ గ్రామ అధ్యక్షులు జగ్గిలపురం యాదగిరి, మాజీ సర్పంచ్ వంగ శ్రీనివాస్, గాదపక విష్ణు, జనగాం యాదగిరి, స్వామి తదితరులు ఉన్నారు..

# గుడుంబా స్వాధీనం, ద్విచక్ర వాహనం సీజ్



**వాజేడు, అక్టోబర్ 20, మనం న్యూస్ :** వాజేడు మండలంలో పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల కృష్ణాపురం గ్రామ జాతీయ రహదారిపై శుక్రవారం పోలీస్ బలగాల వాహన తనిఖీలో 40 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశారు. పేరూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ జి రమేష్ తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఉన్నత అధికారుల సూచన మేరకు సివిల్, సిఆర్‌పిఎఫ్ బలగాలతో వాహన తనిఖీ చేపట్టగా వాజేడు మండలం చెరుకూరు గ్రామానికి చెందిన పెండతోట మల్లచారి తండ్రి బ్రహ్మానందం అనే వ్యక్తి ప్రభుత్వ నిషేధిత గుడుంబానం పక్క రాష్ట్రమైన చత్తీస్గఢ్ నుండి తరలిస్తుండగా ఆ వ్యక్తిని పట్టుకొని స్థానిక ఎమ్మార్వో ముందు లక్ష రూపాయల పూచికత్తుతో బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు. పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గుడుంబా అమ్మినచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బిఆర్ఎస్ కి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరిక

## -పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన దొంతి



**చెన్నారావుపేట, అక్టోబర్ 20, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండలం ఎల్లయగూడెం గ్రామం బిఆర్ఎస్, బిజెపి నుండి పలువురు నాయకులు ఆ పార్టీలకు రాజీనామ చేసి మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. పార్టీలో చేరిన వారిలో భాషబోయిన మహేందర్, జనార్దన్, పానుగంటి కొమురయ్య, కర్రె మురళి, అలువాల లక్ష్మీ నర్సయ్య, అలువాల సుధాకర్ లు ఉన్నారు. దొంతి వీరికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎం భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు జినుకుల కనకమల్లు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆమీరోద్దీన్, అక్కల్ చెడ సర్పంచ్ తూటి పావని రమేష్, చిప్ప లక్ష్మణ్, చిప్ప ఈశ్వర్, బాషాబోయిన వెంకటేశ్వర్లు, భిక్షపతి, గంధం బుచ్చి రాములు, భాషాబోయిన రమేష్, అక్కల్ చెడ ఉప సర్పంచ్ బానోత్ వీరన్న నాయక్, భూక్య సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా బిల్లు సత్వర అమలు కోసం బతుకమ్మ ఆడాలి

## ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపు



**వాజేడు, అక్టోబర్ 20, మనం న్యూస్ :** చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు త్వరితగతిన అమలు చేయాలని, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. శుక్రవారం ములుగు జిల్లా వాజేడు మండలం ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న గుడిసె వాసులకు మద్దతు తెలిపారు. అనంతరం గుడిసెల కేంద్రంలో బతుకమ్మ ఆట పాటలు ఆడి అలరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా బిల్లు సత్వర అమలు కొరకు బతుకమ్మ ఆడాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్నా దాడులను అరికట్టాలని,బీజేపీ అధికారం లోకి వచ్చిన తరువాత మహిళల స్వేచ్ఛ స్వాతంత్ర్యలపై ముందెన్నడు లేని విధంగా దాడులు జరుగుతున్నాయని, మహిళల పై అనేక ఆంక్షలు విధిస్తూ బీజేపీ నాయకులు శాశిస్తున్నారని అన్నారు. మహిళల సమస్య లపై అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా ) నిరంతరం ఉద్యమాలు చేస్తుందని, సమాన హక్కుల కోసం ఐద్వా పోరాడుతుందని వారు మాట్లాడుతూ అన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించుదాం, మహిళలను దేశాన్ని రక్షించుదాం అనే నినాదంతో దేశావ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిపు జాతలు ద్వారా చైతన్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజన తరువాత మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేస్తామని బీజేపీ ప్రభుత్వం చెప్పడం సరికాదన్నారు, నియోజకవర్గల పునర్విభజనతో సంబంధం లేకుండా 2024 ఎన్నికల్లో మహిళా బిల్లు అమలు చేయాలనీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, జిల్లా కమిటి సభ్యులు చిట్టిబాబు, మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు, బచ్చల కృష్ణబాబు, గుగ్గిళ్ల దేవయ్య, జజ్జరి దామోదర్, బచ్చల సౌమ్య, పాయం కుమారి, తోలేం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు..

# బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి గెలవడం ఖాయం

## క్లస్టర్ ఇంచార్జ్ జనగాం యాదగిరి



**చిల్పూర్, అక్టోబర్ 20, మనం న్యూస్ :** బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని చిల్పూర్ క్లస్టర్ ఇంచార్జ్ జనగామ యాదగిరి అన్నారు. మండలంలోని చిన్న పెండ్యాల గ్రామంలో మండలానికి చెందిన 109 బూత్ ఇన్చార్జిల సమావేశం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జనగాం యాదగిరి మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి విజయం దాదాపు ఖరారు అయిందని, మెజారిటీ కోసమే భూత్ ఇంచార్జిలు కష్టపడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, అంతేకాక ప్రజలను చైతన్యం పరుస్తూ బిఆర్ఎస్ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని ఆయన కోరారు. బిఆర్ఎస్ మేనిఫెస్టోను గడపగడపకు తీసుకెళ్లి కడియం శ్రీహరి అత్యధిక మెజార్టీతో గెలిపించే లక్ష్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న బూత్ ఇంచార్జి తాళ్లపల్లి సంపత్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 27 న నియోజకవర్గం లో నిర్వహించే కెసిఆర్ సభను విజయవంతం చేయడమే కాకుండా, నవంబర్ 30 న జరగనున్న అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల్లో చిల్పూర్ మండల బూతుల నుండి అత్యధిక ఓట్లు పడేవిధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జిలు బత్తుల రాజన్ బాబు, తాళ్లపల్లి క్రాంతి కుమార్, తాళ్లపల్లి జగన్నాథం, తాళ్లపల్లి గంగరాజు, తాళ్లపల్లి స్వామి, వేముల శ్రీనివాస్, కొత్తపల్లి యాకరాజు, గుంటి మల్లయ్య, రామడుగు సమ్మయ్య, పేరాల రాజమౌళి, పిల్లలమరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి మాతగా భద్రకాళి అమ్మవారు



**వరంగల్ కల్చరల్, అక్టోబర్ 20, మనం న్యూస్ :** నగరంలోని ప్రసిద్ధిగాంచిన భద్రకాళి ఆలయంలో అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఆరు రోజుకు చేరాయి ఆరవ రోజు అమ్మవారిని సరస్వతి మాతగా అలంకరించి పూజలు చేశారు. శుక్రవారం కావడంతో భక్తులు ఉదయం నుండే అమ్మవారిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈఓ శేషు భారతి అన్ని ఏర్పాట్లు చేశారు.



అమ్మవారిని శుక్రవారం తెలంగాణ చీఫ్ విప్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్. శారద విద్యాసంస్థలు హైదరాబాద్ వారు అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రతిరోజు జరిగే సాయంకాలం సాంస్కృతిక కార్యక్రమాల్లో కళాకారులు ప్రదర్శించిన ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. సాయంకాలం విద్యుత్ కాంతులతో ఆలయ ప్రాంగణం అంతా కలకలలాడింది.

# వర్ధన్నపేట ఎలక్షన్ కోడ్ సందర్బంగా చేసిన తనికీలు



**వర్ధన్నపేట, అక్టోబర్ 20, మనం న్యూస్ :** ఎలక్షన్ కోడ్ అమల్లోకి రావడంతో పోలీసులు ముమ్మర తనిఖీలు చేపడుతున్నారు. గుర్తింపు పత్రాలు లేకుండా నగదు కనపడితే వెంటనే సీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో హైవేపై వెళ్తున్న వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేసిన తర్వాతనే పంపిస్తున్నారు. తనిఖీల్లో అనుమతి పత్రాలు లేకుండా నగదు దొరికితే వెంటనే సీజ్ చేస్తున్నారు. శుక్రవారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణం జాతీయ రహదారిపై పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. వాహన తనిఖీలు చేస్తున్న సమయంలో విజయవాడ నుంచి వరంగల్ కు బొలెరో వాహనంలో ఎటువంటి అనుమతి లేకుండా లక్షల నగదు తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. నగదుకు సంబంధించిన పత్రాలు చూపించకపోవడంతో డబ్బులను సీజ్ చేసినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# పిఏసిఎస్ సిఇఓ శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలి

## సొసైటీ ఛైర్మన్ చీమలపాటి రవీందర్



**రఘునాథపల్లి, అక్టోబరు 20, మనం న్యూస్ :** సిఇఓ వంగ శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవడంలో సంబంధిత అధికారులు పూర్తిగా విఫలమయ్యారని సొసైటీ ఛైర్మన్ చీమలపాటి రవిందర్ జీ ఆవేదన వ్యక్తం చేశారు. పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ మూడు ధర్మతో కలిసి శుక్రవారం మండలంలోని కంచనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యనిర్వహణ అధికారి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఛైర్మన్ చీమలపాటి రవిందర్ మాట్లాడుతూ పిఏసిఎస్ సిఇఓ వంగ శ్రీనివాస్ పలు అవకతవకలకు పాల్పడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తుండడంతో పిఏసిఎస్ పాలకవర్గం సిఇఓ ను విధుల నుండి తప్పించాలని ఏకగ్రీవ తీర్మానం చేసి విధుల నుండి తప్పించి తాత్కలిక సిఇఓ ను ఏర్పాటు చేశామని తెలిపారు. పిఏసిఎస్ కు సంబంధించిన రూ. 10 లక్షలను తన సొంత ఖర్చులకు వినియోగించుకోని ఇప్పటి వరకు సొసైటీ ఖాతాలో జమ చేయలేదని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చనిపోయిన రైతుల పేరుమీద పంట రుణాలు తీసుకుంటూ పలు ఆ క్రమాలకు పాల్పడుతున్నప్పటికి డిసిసిబి మేనేజర్ తోపాటు సంబందిత అధికారులు అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోకవడం విడ్డూరంగా ఉందన్నారు. సిఇఓ అక్రమాలలో అధికారులకు సైతం వాటా ఉండి ఉంటుందన్న అనుమానాలను రైతులు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. సంబంధిత అధికారులు అక్రమాలకు పాల్పడిన సిఇఓ శ్రీనివాస్ పై చర్యలు తీసుకోకుంటే లను ఏకం చేసి అందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

# బతుకమ్మ ఆశీస్సులతో గెలుపు నాదే

**-మహిళామణులతో కోలాటం ఆడిన సింగపురం ఇందిర**

**-6 గ్యారెంటీ లతో ఉత్సాహంతో ఉన్న రాష్ట్ర ప్రజలు**


**-సింగపురం ఇందిర కు అడుగడుగునా నీరజనం పలికిన ఆడపడుచులు**



**ధర్మసాగర్, అక్టోబర్ 20, మనం న్యూస్ :** స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర గడప గడప కు 6 గ్యరెంటీ ల ప్రచారంలో భాగంగా ధర్మసాగర్ మండలంలో పలు గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజలు తమ వెన్నంటి ఉన్నారని ఈ ఎన్నికలలో విజయం తనదేనని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పాలకులు చేసిన మోసాలతో ప్రజలు విసిగిపోయారని ఈసారి స్టేషన్ ఘన్‌పూర్ లో విజయం తనదేనని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం (ఇందిరమ్మ ప్రభుత్వం) రానున్నదని, సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీ లతో మహిళలు, రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల నుండి బయటపడుతారని అన్నారు. అనంతరం నర్సింగరావు పల్లె గ్రామంలో మహిళ లతో బతుకమ్మ కోలాటం ఆడి ఉత్సాహపరిచారు.

# పువ్వులను పూజించే సంస్కృతి గల రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం





**నడికూడ, అక్టోబర్ 20, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గంలోని నడికూడ మండలంలోని చర్లపల్లి గ్రామంలో బతుకమ్మ పండుగ వేడుకల్లో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మహిలందరికి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పువ్వులను పూజించే సంస్కృతి గల పండుగ బతుకమ్మ పండుగని అలాంటి గొప్ప సంస్కృతి గల రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రమని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మ పండుగకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మహిళలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మదర్సాలలో ఉన్న మసీదులో మతపెద్దలతో సమావేశమైన ఎమ్మెల్యే



**వరంగల్ శివనగర్, అక్టోబర్ 20, మనం న్యూస్ :** వరంగల్ శంభుని పేటలో మదర్సలలో ఉన్న మసీదులో మతపెద్దలతో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమావేశమై వారితో కలిసి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాబోవు ఎన్నికల్లో మసీద్ పెద్దలను తమ మద్దతు తెలిపాల్సిందిగా కోరారు ఈ సందర్భంగా మైనారిటీల అభివృద్ధికి పెద్దపీట వేసి తమ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కి పూర్తి మద్దతు తెలిపి అఖండ మెజారిటీతో గెలిపిస్తామని మత పెద్దలు ఏకగ్రీవంగా తెలిపారు. కార్పొరేటర్లు భోగి సువర్ణ సురేష్, సోమిశెట్టి ప్రవీణ్, మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, మైనారిటీ నాయకులు ఉల్ఫత్ మైనారిటీ పెద్దలు ముఖ్య నాయకులు హాజర య్యారు.

## పాలకుర్తి బిఆర్ఎస్ బి-ఫామ్ తో సర్వమతాల ఆశీర్వాదాలు తీసుకున్న ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఉష



**పాలకుర్తి, అక్టోబర్ 20, మనం న్యూస్ :** పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ముఖ్యమంత్రి కెసిఆర్ చే బి-ఫామ్ ను తీసుకున్న ఎర్రబెల్లి దయాకర్ రావు శుక్రవారం దయాకర్ రావు సతీమణి ఉషమ్మ సర్వ మతాల ఆశీర్వాదాలు తీసుకున్నారు. యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మి నర్సింహా స్వామీని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి బి-ఫామ్ ను స్వామీ వారి పాదాల వద్ద ఉంచి ఆశీస్సులు పొందారు. దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెం గ్రామం లోని మసీద్ లో అల్లా ఆశీస్సులు, కడవెండి గ్రామంలోని చర్చిలో జీసెస్ ఆశీర్వాదాలతో పాటు మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీ నర్సింహాస్వామీ సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి బి-ఫామ్ కు ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ఉషమ్మ మాట్లాడుతూ సర్వమతాల దేవుళ్ళ ఆశీస్సులు దయ్యన్న పై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

**-ములుగు ఎమ్మెల్యే సీతక్క తనయుడు దనసరి సూర్య**



**ములుగు, అక్టోబర్ 20, మనం న్యూస్ :** గోవిందరావుపేట మండల మొట్లగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కుర్సం కన్నయ్య సోదరుడి కుమారుడు కుర్సం తరుణ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబాన్ని ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క తనయుడు దనసరి సూర్య శుక్రవారం పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. అలాగే వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ పండుగకు అంతా సిద్ధం



**లింగాల ఘన పురం, అక్టోబర్ 20, మనం న్యూస్ :** మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించే స్థలాల్లో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. మండల కేంద్రంలో పాత చెరువు సమీపంలో పోచమ్మ దేవాలయం వద్ద ఆట స్థలం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సాధం విజయమనోహర్. ఉప సర్పంచ్ కేమిడి కవిత వెంకటేష్. ఎంపిటిసి కేమిడి బిక్షపతి లు మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ వేడుకలకు వచ్చే మహిళకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ లైటింగ్ తోపాటు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. సద్దుల బతుకమ్మ వేడుకలు ప్రశాంత వాతావరణంలో గ్రామ ప్రజలు నిర్వహించుకోవాలని కోరారు

# మంత్రి నామినేషన్ కోసం కుట్టు శిక్షణ పొందిన మహిళ విరాళం

**దేవరుప్పుల, అక్టోబర్ 20:** పొందిన దానికి రెట్టింపుగా తిరిగి ఇవ్వడం తెలంగాణ సంస్కృతి. ఆ సంస్కృతిని ప్రతిబింబిస్తూ కుట్టు శిక్షణ తీసుకున్న ఓ మహిళ మంత్రి ఎర్రబెల్లి రుణం తీర్చుకునే ప్రయత్నం చేసింది.పాలకుర్తి నియోజకవర్గంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందించిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ పొంది, కుట్టు మిషన్ ను పొందిన దేవరుప్పుల మండలం కడవెండి గ్రామానికి చెందిన గుమ్మడవెల్లి రాజ కుమారి, సొంతంగా మిషన్ కుట్టగా వచ్చిన డబ్బులను ఎర్రబెల్లి



దయాకర్ రావు గారికి నామినేషన్ ఖర్చులకు ఇచ్చింది. మంత్రి ఎర్రబెల్లి దేవరుప్పుల మండలంలో శుక్రవారం పర్యటిస్తున్న విషయం తెలుసుకుని ఆయన్ని తమ ఇంటికి ఆహ్వానించి మరీ, డబ్బులు ఇచ్చి, తన వితరణను, కృతజ్ఞతను చాటుకుంది. మంత్రి ఆమె అభిమానాన్ని సంతోషంగా స్వీకరించి, ఆమెను, ఆమె కుటుంబాన్ని ఆశీర్వదించారు. ప్రజల ఆదరాభిమానాలు మరచిపోలేని వని, వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు.

# చిన్న వయసులో పెద్ద సాయం

**- ఎమ్మెల్యే నరేందర్ ఎన్నికల ఖర్చుకు 10 వేల సాయం**

**- నాలుగు సంవత్సరాలు దాచుకున్న డబ్బులు ఎమ్మెల్యేకు అందజేత.**

**- తన పెద్ద సాయానికి ఉద్వేగానికి లోనైన ఎమ్మెల్యే, అతన్ని ఆలింగనం చేసుకొని కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే.**



**వరంగల్ శివనగర్, అక్టోబర్ 20, మనం న్యూస్ :** అతి చిన్న వయసులో పెద్ద సహాయం చేసి శభాష్ అనిపించుకున్నాడు ఓ బుడతడు. శంభునిపేటలోని ఓ మసీదులో మత పెద్దలతో సమావేశమైన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వద్దకు మహమ్మద్ అల్తాఫ్ ఉస్సేన్ అనే కుర్రాడు వచ్చి తాను నాలుగు సంవత్సరాలుగా దాచుకున్న పదివేల రూపాయలను ఎమ్మెల్యే నరేందర్ కు అందించారు ఎందుకిస్తున్నావ్ ఈ డబ్బులు అనే ఎమ్మెల్యే అడగగా వరంగల్ ను గొప్పగా అభివృద్ధి చేసారని ప్రస్తావిస్తూ రాబోవు ఎన్నికల్లో ఎమ్మెల్యే నరేందర్ మళ్ళీ గెలవాలని తన ఎన్నికల ఖర్చుకు ఉపయోగించుకోవడానికీ తన చిన్నసాయమన్నారు. ఆ చిన్నోడి సాయానికి ఉద్వేగానికి లోనైన ఎమ్మెల్యే తనని ఆలింగనం చేసుకొని శభాష్ బేటా ఇంత చిన్న వయసులో పెద్ద ఆలోచన చేసావంటూ ఎమ్మెల్యే కుర్రాడికి కృతజ్ఞతలు తెలిపి సంతోషాన్ని వ్యక్తం చేశారు

# ఓటరు చైతన్యంపై అవగాహన కార్యక్రమం

**వరంగల్ టౌన్, అక్టోబర్ 20, మనం న్యూస్ :** వరంగల్ (తూర్పు) 106 నియోజకవర్గ పరిధి లోని లక్ష్మీపురం సిఆర్పి లో శుక్రవారం మెప్మా ఆధ్వర్యంలో రిసోర్స్ పర్సన్స్ (ఆర్పి లు), ఓబి లకు ఎస్వీఈఈపి (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్)-2023 పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా స్వీప్ నోడల్ అధికారి నర్సింహా మూర్తి అవగాహన కలిగిస్తూ ఆర్పి లు, ఓబి లకు ఎన్నికల




నియమావళి, ప్రక్రియ పై కనీస అవగాహన కలిగి ఉండాలని, క్షేత్ర స్థాయిలో స్వయం సహాయక బృందాలకు ఆర్పి లు, ఓబి లు ఓటు హక్కు పై చైతన్యం కలిగిస్తూ ఓటు ప్రాధాన్యత పై అవగాహన కలిగించి ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం సిఓ లు, ఆర్పి లు, ఓబి లచే ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా స్వీప్ నోడల్ అధికారి నర్సింహమూర్తి, నియోజకవర్గ నోడల్ అధికారి కోలా రాజేష్ కుమార్ గౌడ్, టిఎంసి రమేష్, సిఓ లు రమాదేవి, రజిత, రాజ్ కుమార్, ఖలీద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి పెద్ది సమక్షంలో బిఆర్ఎస్ లోకి చేరికలు

**చెన్నారావుపేట, అక్టోబర్ 20, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండలం పుల్లయ్యబోడు తండా నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన 12 కుటుంబాలు శుక్రవారం నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు పార్టీలో చేరిన వారిలో గుగులోత్ దేవా, గుగులోత్ రమేష్, భూక్యా చందూలాల్, లావుద్య కిషన్, దరావత్



సార్య, దరావత్ పులు, తేజవత్ రవి, జాటోత్ గజ్యా (కిషన్), బానోత్ రమేష్, అజ్మీర మంగిలాల్, జాటోత్ అఖిల్, బానోత్ శ్రీను, భూక్యా రమేష్, భూక్యా సాయిలు వున్నారు వీరికి పెద్ది బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల, స్థానిక నాయకులు, సర్పంచ్ సమ్మనాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు అజ్మీరా బిక్షపతి, మాజీ ఉపసర్పంచ్ అజ్మీరా బాలాజీ, మాజీ సొసైటీ డైరెక్టర్ అజ్మీరా రాజు, సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, రైతు కో-ఆర్డినేటర్ బద్రి తిరుపతి, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు, అన్నదానం చేసిన ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ మట్టెవాడ, అక్టోబర్ 20, మనం న్యూస్ :** శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కొత్తవాడలో విశ్వబ్రాహ్మణ పురోహితులు నరేష్ చారి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి వద్ద వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడే ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట మాజీకార్పొరేటర్ యెలుగం లీలావతి సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు చిప్ప వేంకటేశ్వర్లు, వివిధ డివిజన్ల నాయకులు, యుత్ నాయకులు హరికృష్ణ, వివిధ డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు యూత్ నాయకులు ఉన్నారు

# శ్రీ దేవీ శర్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే నన్నపునేని



**వరంగల్ మట్టెవాడ, అక్టోబర్ 20, మనం న్యూస్ :** శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కొత్తవాడలో సన్షైన్ యూత్ అద్యక్షులు భాషకర్ల హరిక్రష్ణ పటేల్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాలలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడే ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతి సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు చిప్ప వేంకటేశ్వర్లు, వివిధ డివిజన్ల నాయకులు, యుత్ నాయకులు, వివిధ డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు యూత్ నాయకులు ఉన్నారు

# చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే సీతక్క తనయుడు దనసరి సూర్య

**తాడ్వాయి, అక్టోబర్ 20, మనం న్యూస్ :** తాడ్వాయి మండల అధ్యక్షులు జాలపు అనంత రెడ్డి మనవడి మనవరాలు మొదటి పుట్టిన రోజు మహోత్సవానికి విచ్చేసి చిన్నారులను



ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క తనయుడు దనసరి సూర్య ఆశీర్వదించారు. తాడ్వాయి మండలం రెడ్డి గూడెం గ్రామంలో తాడ్వాయి మండల అధ్యక్షులు జాలపు అనంత రెడ్డి మనవడు మనవరాలి మొదటి పుట్టిన రోజు మహోత్సవ కార్యక్రమానికి ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క తనయుడు దనసరి సూర్య విచ్చేసి చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ కాశీబుగ్గ, అక్టోబర్ 20, మనం న్యూస్ :** శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తిలక్ రోడ్ లో దుర్గామాత యూత్ సుధాకర్, శివ నవీన్, కృష్ణ, చింటు వారి యూత్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాలలో అమ్మవారి వద్ద ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడే ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, యూత్ నాయకులు ఉన్నారు

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ కాశీబుగ్గ, అక్టోబర్ 20, మనం న్యూస్ :** శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కాశిబుగ్గ పోచమ్మ గుడి వద్ద మెగా ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాలలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, యూత్ నాయకులు ఉన్నారు

## అమ్మవారి ఉత్సవాలకు హాజరై ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ టౌన్, అక్టోబర్ 20, మనం న్యూస్ :** శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో బాగంగా ఎల్బి నగర్ లో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమ్మవారి ఉత్సవాలకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు ఉన్నారు

# పారదర్శకంగా మొదటి దశ ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి





**-జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి**

**ములుగు, అక్టోబర్ 20, మనం న్యూస్ :** పారదర్శకంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి దశ ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేశామని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం కలెక్టర్ సమావేశం మందిరంలో రిటర్నింగ్ అధికారి, ఐటిడి ఏపిఓ అంకిత్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ డిఎస్ వెంకన్న లతో కలసి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఈవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టామని అన్నారు. మన జిల్లాలో ఉన్న ములుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 303 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, మన జిల్లాలో 609 బ్యాలెట్ యూనిట్లు, 499 కంట్రోల్ యూనిట్లు, 494 వివిప్యాట్ అందుబాటులో ఉన్నాయని అన్నారు. ములుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో అవసరం ఉన్న బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు కు 125, వివిప్యాట్ లు 140 అదనంగా స్పెయిర్ కేటాయించడం జరుగుతుందని, వీటిని కలిపి ర్యాండమైజేషన్ చేసామని, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్‌లైన్ విధానం ద్వారా పారదర్శకంగా ర్యాండమైజేషన్ చేశామని అన్నారు. మన దేశంలో ప్రతి సంవత్సరం ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నాయని, వాటిలో ప్రజల అభీష్టం మేరకు వివిధ పక్షాలకు చెందిన అభ్యర్థులు విజయం సాధించారని, ఈవిఎం యంత్రాలపై అనవసరపు వద్దంతులు, అపోహలు ప్రచారం అవుతున్న నేపథ్యంలో మరింత పారదర్శకత తీసుకోని వచ్చేందుకు ర్యాండమైజేషన్ ప్రక్రియ ఎన్నికల కమిషన్ ప్రారంభించిందని, ఏ ఈవిఎం యంత్రం ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో వెళ్తుందో ఆన్‌లైన్ ఎన్నికల కమిషన్ రూపొందించిన సాఫ్ట్ వేర్ మాత్రమే నిర్దేశిస్తుందని అన్నారు. మొదటి ర్యాండమైజేషన్ సంబంధించి హర్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించామని, నియోజకవర్గ కేంద్రంలో ఉన్న స్ట్రాంగ్ రూం తరలించే సమయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేస్తామని అన్నారు. ఎన్నికల కమిషన్ నూతన ఓటరు నమోదు గడువు అక్టోబర్ 31 వరకు నిర్దేశించిందని, ఓటరు జాబితా లో పేరు నమోదు కాని అర్హులు ఉంటే వెంటనే పేరు నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏఓ ప్రసాద్, తహసిల్దార్ విజయభాస్కర్, రవీందర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సూపర్ ఇండెంట్ సంధ్యారాణి, విజయ్ కుమార్, అనిస్ ఫాతిమా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పోలీసు అమరవీరుల త్యాగాలను మరువద్దు





**వరంగల్, అక్టోబర్ 20, మనం న్యూస్ :** శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణాలర్పించి పోలీసు అమరవీరులను ప్రజలు మరువద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే) పురస్కరించుకోని పోలీసులు క్రోవ్వోత్తుల ర్యాలీని నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్, పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బందితో పాటు, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అశోక జంక్షన్ నుండి వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయము వరకు నిర్వహించిన ఈ ర్యాలీ లోని వారు పోలీస్ కమిషనరేట్ కార్యాలయములోని అమరవీరుల స్థూపం వద్దకు చేరుకొని అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నక్సలైట్ల చేతుల్లో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు వృధాపోవని, వారి త్యాగాల ద్వారా నేడు ప్రశాంత వాతవరణం నెలకొందని, అలాగే అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా నేటి నుండి 31 తేదీ వరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లుగా పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ఈ కార్యక్రమములో డిసిపి లు మురళీధర్, రవీందర్, అబ్దుల్ బారి, అదనపు డిసిపి లు సంజీవ్, సురేష్ కుమార్, రాగ్యా నాయక్ తోపాటు ఏసిపి లు, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐ లు, ఎస్ఐ లు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.







### నాకు మద్దతుగా ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్లు

# ఏకగ్రీవ తీర్మానం చేయడం అదృష్టంగా భావిస్తున్న

**- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**



**వరంగల్ టౌన్, అక్టోబర్ 20, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శివనగర్ స్టేషన్ రోడ్ లోని సాయి కన్వెన్షన్ హాల్ లో జరిగిన వరంగల్ తూర్పు నియోజకవర్గ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్స్ అందరూ తన కుటుంబసభ్యులని వారందరిని కాపాడుకునే జిమ్మేదారి తనదని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్లకు ఏ ఆపద వచ్చినా ముందున్నానని ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్ల సమస్యలపై తాను అసెంబ్లీలో సైతం మాట్లాడి వారి సమస్యకు పరిష్కార మార్గం చూపడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్లు కు 300 గజాల స్థలం కేటాయించడం జరిగిందన్నారు. డాక్టర్ల ఆర్థిక పురోగతి, అభివృద్ధి, వ్యక్తిగత పనిలో వారికి అందుబాటులో ఉంటానన్నారు. 5 ఏండ్లకు ఒకసారి వచ్చే ఓటు మాత్రమే మిమ్మల్ని అభ్యర్థించి 5 ఏండ్లు నిరంతరంగా మీకు సేవ చేస్తూనే ఉంటానన్నారు తన గెలుపుకోసం వరంగల్ తూర్పు నియోజకవర్గ ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్లు ఏకగ్రీవంగా తీర్మానం చేయడం సంతోషంగా ఉందని వరంగల్ ఎమ్మెల్యే మాట ఇస్తే తప్పడని అది అందరికీ తెలుసని మాట ఇచ్చిన అన్నీ పనులు సాధ్యం చేసి చూపిస్తనన్నారు. తనకు మద్దతుగా ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్లు ఏకగ్రీవ తీర్మానం చేయడం అదృష్టం భావిస్తునన్నారు నియోజకవర్గాన గులాబీ జెండా ఎగరేయ్యడానికి ప్రజలందరు చాలా చోట్ల ఇప్పటికే ఏకగ్రీవంగా తీర్మానం చేస్తున్నారన్నారు. తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే నియోజకవర్గానికి 4100 కోట్ల అభివృద్ధి పనులతో కలెక్టరేట్, బస్ స్టేషన్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ఇన్నర్ రింగ్ రోడ్ మెయిన్ రోడ్లతో పాటు అంతర్గత రోడ్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. మరోసారి అవకాశం కల్పించి వరంగల్ తూర్పు నియోజకవర్గం అభివృద్ధిని ముందుకు తీసుకుపోవాల్సిందిగా కోరారు. తన గెలుపుకై ఆర్ఎంపి పిఎంపి డాక్టర్లు బాసటగా ఆసరాగా నిలబడినందుకు ధన్యవాదాలు తెలిపారు. తాను బతికున్నంత కాలం ఆర్ఎంపి డాక్టర్స్ కు సేవ చేస్తూనే ఉంటానని మరో మాట తన కారు గుర్తుపై ఓటు వేసి తనని అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గ ఆర్ఎంపి, పిఎంపి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యవర్గం డాక్టర్లు పాల్గొన్నారు

## బతుకమ్మ సంబురాల వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ పోచమ్మమైదాన్, అక్టోబర్ 20, మనం న్యూస్ :** వరంగల్ దేశాయిపేట కళ్యాణి నగర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల వేడుకలలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ ఆడపడుచులతో కలిసి ఎమ్మెల్యే నరేందర్ బతుకమ్మ ఆడారు తిరొక్కపువ్వులతోఆడపడుచులు అందరూ సంతోషంగా బతుకమ్మ జరుపుకోవాలని సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆడపడుచులు అందరూ గొప్పగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సురేష్ జోషి, కావటి కవిత రాజు యాదవ్, 22 వ డివిజన్ ఇంచార్జ్ విజయ్ భాస్కర్ రెడ్డి, కాలనీ పెద్దలు, మహిళలు, డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం



**వర్ధన్నపేట , అక్టోబర్ 20 , మనం న్యూస్ :** అఖిల భరత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్‌డిఎస్) రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్, ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ మాస్ సావిత్రి ని ప్రజలు ఆదరించాలని గెలిపించాలని ఎంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి పిలుపు నిచ్చారు. శుక్రవారం ఎంఎం ఫంక్షన్ లో ఏర్పాటు చేసిన వర్ధన్నపేట నియోజక వర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం వరంగల్ డివిజన్ కార్యదర్శి మంద రవి అధ్యక్షతన నిర్వహించండం జరిగిందిలి. ఈ సందర్భంగా గోనె కుమారస్వామి మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గం పూర్తిగా అభివృద్ధి కి ఆమడదూరంలో ఉన్నాయి అని కాకతీయ కళా వైభవం, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి నోచుకోలేదు అని పరిశ్రమలు ఏర్పాటులో నిర్లక్ష్యం జరుగుతున్న ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు పటించుకోవటంలో పూర్తిగా వైఫల్యం చెందారు అని, పారిశ్రామిక అభివృద్ధి లేక పోవటంతో నిరుద్యోగం పెరిగిపోతుంది వర్ధన్నపేట నియోజకవర్గం అభివృద్ధి కి తీసుకున్న చర్యలు శూన్యం అని వలస వచ్చి వేలాది మంది అసంఘటిత రంగంలో, భవన నిర్మాణ రంగంలో, అడ్డా కూలీలుగా మారి దినం దినం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తీరు కిరాయి ఇండ్లలో ఉండి అద్దె చెల్లించలేక చాలిచాలని జీవితాలు గడుపుతున్న ప్రజల గురించి పట్టించు కోవడం ప్రజా ప్రతినిధులు మాని వేసి చెరువు కుంటలు, ప్రభుత్వ భూములు ఆక్రమణకు పాల్పడి రియల్ ఎస్టేట్ దందా చేస్తూ ప్రజా అభివృద్ధిని పూర్తిగా విస్మరించారు అని ఇందులో నేడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక శాసనసబ్యులు వైఫల్యం స్పష్టంగా ఉందని అన్నారు. మరోవైపు దేశంలో బిజెపి ప్రజలను విభజించడం మనువాద విధానం ఆచరణలో పెట్టేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నది. శాస్త్రీయ విధానమును పూర్తిగా విద్వంసం చేసి ప్రజల చైతన్యాన్ని గిడిస బారస్తున్నదని దానికి అన్ని విధాలుగా కేసిఆర్ ప్రభుత్వం అండగా నిలుస్తూ మోదీ పార్లమెంటులో తెచ్చిన ప్రతి ప్రజా వ్యతిరేక చట్టాలను బలపరుస్తూ ఆచరణలో మోదీ కేసిఆర్ ఒకే విధానం అవలంబించి ప్రజలపై భారాలు వేస్తున్నాయి. ఈ విధానమునకు వ్యతిరేకంగా ఒక బూర్జువా పార్టీకి మరో బూర్జువా పార్టీ ప్రత్యామ్నాయం కాదని ప్రజా ఎజెండా పని చేస్తున్న వామపక్ష బహుజన శక్తులే సరైనా ప్రత్యామ్నాయం అని ఆదిశలోనే ఎంసిపిఐ(యు) వామపక్ష బహుజన శక్తుల ప్రత్యామ్నాయం నిర్మాణం చేయుటకు ఈ ఎన్నికల్లో అన్ని స్థానాలకు భావసారూప్యం కలిగిన వామపక్ష బహుజన శక్తులతో కలిసి పోటీ చేస్తున్నది. విద్యార్థి నాయకురాలిగా విద్యా సమస్యలపై, నిరుద్యోగ సమస్యలపై, అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా ప్రజలకు కూడు గూడు గుడ్డ కావాలని నిత్యం నిర్బంధాలను సైతం ఎదుర్కొని పోరాడుతున్న విద్యార్థి, మహిళా నాయకురాలు మాస్ సావిత్రి ని వర్ధన్నపేట నియోజకవర్గం ప్రజలు గెలిపించాలని ఎంసిపిఐ(యు) పార్టీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తునది. ఈ సమావేశంలో పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్ద రాపు రమేశ్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్ రెడ్డి, హంస రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు వంగల రాగ సుధా, నర్ర ప్రతాప్, కనకం సంధ్య, గడ్డం నాగార్జున, జిల్లా కమిటీ సభ్యులు బత్తిని కుమార స్వామి, గుగులోత్ అరుణ్ నాయక్, కందికొండ కుమారస్వామి, జిల్లా నాయకులు మట్టెడ మొగిలి, జూలూరి హిందూ, గణేష్, కర్ణకర్, యాదగిరి, రాజక్క, బాబు తదితరుల పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన సొంటి రెడ్డి



**చెన్నారావుపేట, అక్టోబర్ 20, మనం న్యూస్ :** మండలంలోని బాపునగర్ గ్రామానికి చెందిన సేవాలాల్ యూత్ ఆధ్వర్యంలో లింగగిరి గ్రామంలో మండలస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ టోర్నీ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పీసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి హాజరై క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు సర్పంచులు సిద్దన రమేష్, తప్పెట రమేష్, సర్పంచ్ భద్రు నాయక్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య భాస్కర్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చిందం కుమార్, చెన్నారావుపేట, నెక్కొండ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, రావుల మహిపాల్ రెడ్డి, సప్పిడి సాగర్, చీకటి చిన్న రాజు, సప్పిడి నరేష్, మంద సోములు, కుక్కల కోటయ్య, దాసరి కట్టయ్య, కుక్కల అశోక్, మల్లం వేణు, అనుముల సుధాకర్, కుసుమ చెన్నకేశవులు, సాల్మన్, సేవాలాల్ యూత్ బాధ్యులు రాజేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీకి స్వాగతం పలికిన నియోజక కాంగ్రెస్ నాయకులు

**కోరుట్ల, అక్టోబర్ 20 మనం న్యూస్ :** ఏఐసిసి మాజీ అధ్యక్షులు, ప్రస్తుత పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ తెలంగాణ విజయ యాత్రలో భాగంగా శుక్రవారం కోరుట్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో నియోజక కాంగ్రెస్ శ్రేణులు రాహుల్ గాంధీ కి ఘన స్వాగతం పలికారు.. మొదటిసారి కోరుట్ల నియోజక వర్గానికి వచ్చిన రాహుల్ గాంధీ ని శాలువాతో సత్కరించారు. పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్క, రాష్ట్ర నలుమూలల నుండి కోరుట్ల నియోజక వర్గం కేంద్రంలోని ముక్కస్ ఫంక్షన్ హాల్ లో నర్సింగరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భోజన విరామ సమయంలో రాహుల్ గాంధీ తో షుగర్ ఫ్యాక్టరీ పై చర్చించగా మనం అధికారం లోకి రాగానే మూడు నెలల్లో ఏర్పాటు చేద్దాం అని హామీ ఇవ్వడం జరిగిందని, మా ప్రాంతంలో గల్ఫ్ బాధితులు ఎక్కువగా ఉంటారని అనగానే గల్ఫ్ బాధితుల కోసం కార్యాచరణ చేద్దామన్నారు.

